
కథ

అనసూయ, ఆదివారం పొద్దున్నే, వసుధ ఇంటికి వచ్చింది. వస్తూనే, "అన్నయ్యగారేమిటి, అలా ఉన్నారు!" అంది. "ఏం చెప్పమంటావ్‌లే! వదినా! ఈయన మిత్రుడు ఒకాయన ఉన్నాడు, ఆయన కూడా కథా రచయితే! ఓ రెండ్రోజుల క్రితం, ఆయన ఇంటర్వ్యూ పత్రికలో వచ్చింది! మీ ఆనంద్ అన్నయ్య, ఆయన కంటే కథలు బాగా రాస్తారు. అయినా మీ అన్నయ్య ఇంటర్వ్యూ ఏ పత్రికలోనూ రాలేదు". ఇంత చిన్న విషయానికే, అలా బాధపడితే ఎలా వదినా!" "ముఖే ముఖే సరస్వతి" అన్నారు. అన్నయ్య ముఖంలో నాకెప్పుడూ, వీణ కనిపిస్తుంది అన్నయ్య ఇంటర్వ్యూ కూడా త్వరలో వచ్చేస్తుంది! కంగారు లేదు!" అదికాదు అనసూయ వదినా! ఓ పదిహేను చెంచాల కాఫీ పొడి బదులు యియ్యి!" ఎటిఎంలో డబ్బు తీసుకున్నట్లు, వసుధ యింట్లో సరుకులు పట్టుకుపోతుంది, అనసూయ.

# బహుకృత వేషాలు!

- భమిడిపాటి సోమయాజి



"ఆ కందిపప్పు బదులివ్వక పోవడం వలననే, నా ఉసురు తగిలి, మీ ఆయన ఇంటర్వ్యూ రాలేదు" అనుకుంది అనసూయ.

అవును యిందాక అన్నయ్య

ముఖంలో వీణ కనిపిస్తుంది అన్నావ్ కదా! నాకు ఓ ''తంబురా'' కని పిస్తుందేమిటి'' అంది వసుధ.

రెండింటికీ పెద్ద తేడా లేదులే! వీణ అయితే పడుకోపెట్టి వాయిస్తారు, అదే తంబురా అయితే, నుంచోపెట్టి వాయిస్తారు. అయినా నీకు చెప్ప దగిన దాన్ను కాదుకాని, ఓసారి పెళ్లయి పోయిన తర్వాత, వీణయినా, తంబురా అయినా సర్దుకు పోవడమే!

''అంతేనంటావా!'' అంది వసుధ

కాలం గడిచిన కొద్దీ, తన భర్త గురించి పత్రికలో రావాలన్న ఉబలాటం ఎక్కువయిన వసుధ, విలేఖరి వస్తే ఏమేమి స్వీట్లు పెడితే బాగుంటుందని, పక్కవాళ్లని అడిగేది.

వైజాగ్‌లో కొన్నాళ్లు చీటీల వ్యాపారం నమ్మకంగాచేసి, తర్వాత నమ్మక ద్రోహం చేసి, ఓ పదిహేను లక్షల దాకా జనాన్ని ముంచి, హైదరాబాద్‌కి వచ్చిన ఒక మోసగాడు, ఈ విలేఖరి ప్రస్తావన విన్నాడు! ఇంకో పని మొదలెట్టేదాకా, ఈ విలేఖరి వేషధారణ బాగుంటుందని నిశ్చయించుకున్నాడు.

ఓ రోజు, ఆనంద్ యింటి సమీపంలో తచ్చాడుతూ, ''ఇక్కడ ఆనంద్‌గారని కథలు రాస్తారూ ఆయన యిల్లెక్కడ'' అని, అనసూయని అడిగాడు.

ఆనంద్ కథా రచయిత, తన సొంత అన్నయ్యే అన్నట్లు, ''ఆనంద్ అన్నయ్య యిల్లు యిదే'' అంటూ, ఆ విలేఖరి వేషధారిని ఆనంద్ యింటికి తీసుకెళ్లి, ''ఎవరో చూస్తే, విలేఖరేమో అనిపిస్తోంది!'' అని, వసుధతో చెప్పింది.

ఆనందంతో సహా వసుధ బయటకి వచ్చి, ''ఎవరండి మీరు'' అంది.

నా పేరు ఆషాఢభూతి! ఆనంద్‌గారి గురించి వచ్చాను! ఆయన్ని యింటర్వ్యూ చెయ్యాలి!'' అన్నాడు.

''ఆషాఢభూతి'' అంటే

''భవభూతి''

చుట్టమోమో అనుకున్న ఆనంద్‌కి, కొంచెం అనుమానం వచ్చి, మీ మోటర్ సైకిల్ ఏది అన్నాడు.

''అసలు నేను మిమ్మల్ని ప్రశ్నలు వేయడానికి వస్తే, నన్నే ప్రశ్నించారు మీరు! మోటార్ సైకిల్ కొంచెం ట్రబుల్ ఇచ్చింది! రిపేర్‌కి ఇచ్చానన్నాడు

ఈ వచ్చిన వాడు కాస్తా జారిపోతే, ఇక ఈ జన్మకి ఆనంద్ ఇంటర్వ్యూ పత్రికలో రాదని చెప్పి, రండి లోపలికి దయచెయ్యండి అంది వసుధ.

ఈ కుర్చీలో కూర్చోండి, మంచి నీళ్లు తెస్తాను, అంటూన్న వసుధతో ''అండీ! అనక్కర్లేదమ్మా, నువ్ మా చచ్చి పోయిన చెల్లెలిలా కనిపిస్తున్నావ్'' అన్నాడు ఆషాఢభూతి.

''వసుధకి అన్నయ్య అవుతే, నాకు బావగారి వరస అనుకుంది, అనసూయ.

ఇంతలో, అనసూయ వదినా!



ఏమనుకోకుండా, మీ ఆయన్ని పంపించి, కలాఖఃడ, బాసుందీ వగైరా స్వీట్లు రకానికి ఓ రెండేసి కిలోలు తెప్పించి పెట్టు అంది వసుధ.

అనసూయ పిల్లలకి గులాబ్ జామ్ అంటే చాలా ఇష్టం. పన్లోపని గులాబ్ జామ్ కూడా తెప్పిస్తాను. కలాఖండ, గులాబ్ జామ్ కలిపితే ''గంగా జమున'' అవుతుంది. చాలా రుచిగా ఉంటుంది అంది

అనసూయ.

''ఇక మొదలెడదామా!'' అన్నాడు ఆషాఢభూతి, అదేదో సంగీత కచేరీలా!

''అయ్యో! ఈ ''గంగా జమున'' తిని మొదలెట్టండి! మీకు ''గంగా జమున'' యిష్టమేనా అన్నయ్యా!'' అంది వసుధ

''గంగా జమునా' అన్నా, ''త్రివేణీ సంగమం'' అన్నా చాలా ఇష్టం'' అన్నాడు, మూడో స్వీటు కూడా మేళ విస్తారన్న ఉద్దేశ్యంతో.

''ఆనంద్ గారూ! మీరు చదువుకునే రోజుల్లో ఏమైనా కథలు రాసారా!'' అన్న ప్రశ్నతో ఇంటర్వ్యూ మొదల య్యింది.

కాలేజీలో ప్రవేశించిన మొదటి సంవత్సరంలో మా నాన్న ఓ కథ రాసారండి.

వీళ్ల నాన్న వీపు మీద రాసినట్లు చెపుతున్నాడు. అనుకుంటూ అందులోని కథా విషయం వివరించండి!'' అన్నాడు ఆషాఢభూతి.

నేను కాలేజీలో చేరేటప్పుడు, మానాన్న ఒక్క ప్యాంట్ కూడా కుట్టించలేదు! నిక్కర్లతోనే వెళ్లేవాడిని, అవికూడా హైస్కూల్లో వాడుకున్న పాత నిక్కర్లే! ఆడపిల్లలు సిగ్గుపడి, పక్కకి వెళ్లి నవ్వుకునేవారు. బూట్లు కొనివ్వలేదు సరికదా! పాత చెప్పులతో కాలేజీకి వెళ్లమన్నారు. ఈ విషయాలన్నీ ఆ కథలో రాశాను''

''మరి మీ నాన్నగారి మీద కథ రాసినందుకు, మీ అమ్మగారికి కోపం రాలేదా!''

''అప్పటికే మా అమ్మకి మంచి చీరలు కొనివ్వలేదని ఆవిడకి మా నాన్నమీద కోపం ఉండేది. అందుకని ఆ కథ చదివిన మా అమ్మా, అమ్మమ్మా నన్ను ముద్దుపెట్టుకుని, 'శభాష్' అని మెచ్చుకుంటూ, ''నువ్ ముందు ముందు పెద్ద రచయితవు అవుతారా!'' అని ఆశీర్వదించారు. వారి ఆశీర్వచన ఫలితమే నన్ను ఇంత పెద్ద రచయితని చేసాయ్'' అని, కళ్ల నీళ్లు పెట్టుకున్నాడు ఆనంద్.

''ఏడవకండి! మీ రేడిస్తే నేను చూడలేను'' అన్నాడు ఆషాఢభూతి ఆప్యాయత నటిస్తూ.

''ఆనందభాష్పాలు సార్''

''అయితే ఫర్వాలేదు!''

పాపం! ఆషాఢభూతి దొంగ విలేఖరి కదా!తర్వాత, ''ఏమి అడగాలా'' అని మదన పడుతూన్న సమయంలో, తను హైస్కూల్లో చదువుకునేటప్పుడు, వక్తృత్వ పోటీలకి ఇచ్చిన 'కత్తా! కలమా!'' అన్న చర్చనీయాశం, గుర్తొచ్చింది. ''బ్రతికాంరా భగవంతుడా!'' అనుకుంటూ మీ దృష్టిలో కత్తి గొప్పదా కలం గొప్పదా!' అన్నాడు.

''ఇందులో కత్తి కూడా ఉంది! జాగ్రత్తగా ఉండడం మంచిది'' అని మీరెలా అంటే అలాగే అన్నాడు ఆనంద్.

ఈ సమాధానం వినిన అనసూయ, అబ్బో! ఏమిటో అనుకున్నాను! ఆనంద్ అన్నయ్య అఖండుడు! నిత్యం కలలలో కథలు రాస్తూ కూడా, కలం గొప్పదని అనకుండా, ఆకత్తి తనమీదకి రాకుండా తప్పించుకు న్నారు! అంది వసుధతో.

మరేమనుకున్నావ్! మానాన్నగారు పెళ్లి చూపులప్పుడే, కుర్రాడు కత్తిలాంటి వాడు!బహుమేధావి! ఓ పట్టాన్ని ఎవరికీ దొరకడు! అన్నారు, మా అమ్మతో అంది, వసుధ.

అందుకే, ''పుణ్యంకొద్దీ పురుషుడు!'' అన్నారు! అంది అనసూయ.

''ఉండుడు, తర్వాత ప్రశ్న విందాం!''

''ఏమైనా కథా సంకలనాలు ఉన్నాయా!

''సంకనలాలు లేవంటూ'' లంఖణాలు చేసినట్లు పెట్టాడు, ఆనంద్

తన మొహం!

పాపం! ఆషాఢభూతి దొంగ విలేఖరి కదా!తర్వాత, ''ఏమి అడగాలా'' అని మదన పడుతూన్న సమయంలో, తను హైస్కూల్లో చదువుకునేటప్పుడు, వక్తృత్వ పోటీలకి ఇచ్చిన 'కత్తా! కలమా!'' అన్న చర్చనీయాశం, గుర్తొచ్చింది. ''బ్రతికాంరా భగవంతుడా!'' అనుకుంటూ మీ దృష్టిలో కత్తి గొప్పదా కలం గొప్పదా! అన్నాడు. ''ఇందులో కత్తి కూడా ఉంది! జాగ్రత్తగా ఉండడం మంచిది'' అని మీరెలా అంటే అలాగే అన్నాడు ఆనంద్.

పరిస్థితి గమనించిన వసుధ, ఇంకో ప్లేటు స్వీట్లూ, జీడిపప్పు కొట్టింది. ఈ సంకలనాల విషయంలో, సర్దుబాటు చేసి, ఎలాగైనా ఇంటర్వ్యూ పేపర్లో వచ్చేటట్లు చెయ్యండి, అన్నయ్యా! అంది.

ఈ గులాబ్‌జామ్ కలాఖండ్ వగైరా ఇంట్లో చేసినవేనా! అడిగాడు ఆషాఢభూతి.

బజారు సరకు అంటే, ఇంటర్వ్యూకి భంగం కలుగుతుందేమో నని, ఈ రోజు పొద్దున్నే ఇంట్లో చేశాను, వెళ్లేటప్పుడు పేక్ చేసి యిస్తాను అంది వసుధ.

ఆ! ఆనంద్ గారూ! మీకు బాగా నచ్చిన కథకాపీ ఒకటి యివ్వండి

మళ్లీ ఏ కొంప మునుగుతోందోనని, ఈ పూట ఇక్కడ భోజనం చేసి వెళ్లండి అన్నయ్యా! అంది వసుధ

రేపుకెమెరా అద్దెకి తీసుకుని వస్తా కదా! రేపు తింటాన్లే

రేపంతా యిక్కడే తినండి

అలాగేనమ్మా, నువ్ ప్రత్యేకంగా చెప్పాలా!

''అన్నయ్యా! ఒక్క విషయం అడుగుతున్నానని ఏమనుకోవద్దు! నా ఫోటో కూడా పేపర్లో వేయిస్తారా!

''మీ ఆయన రచనా వ్యాసంగానికి'' నువ్ ఏ విధంగా



సహకరించావో చెప్పాలి!

మా పుట్టింటి వాళ్లకి పోటీలు, కొట్లాటలు ఇష్టం లేవు! నేను వద్దని చెపుతున్నా, మా శ్రీవారు తన కథ ఒకటి దీపావళి కథల పోటీకి పంపించారు. అది పేలని టపకాయలా తుస్సుమంది, దాన్తో ఈయన మంచం పట్టేశారు! అప్పుడు మా పుట్టింటి నుంచి ఓ పది మందిని దింపేశాను. ఖర్చు భరించలేక, మంచం దిగిపోయారు! ఆ తర్వాత ఏ కథైనా పోటీక పంపిస్తే ఒట్లు! రోగం కుదిరింది!

''శభాష్'' అనకపోతే, స్వీట్స్ ప్యాకెట్లు యివ్వదని, ''చాలా బాగుందమ్మా, శభాష్! అన్నాడు ఆషాఢ భూతి.

''మరి మీరు రేపు ఎన్ని గంటలకి వస్తారు, అన్నయ్యా!'' అంది.

''కెమెరా ఒకటి అద్దెకి తేవాలి, ఓ అయిదువేలు డిపాజిట్ చేస్తేకాని యివ్వడు, మోటర్ సైకిల్ రిపేర్ చేసి రేపొద్దున్నైనా యిచ్చేస్తే ఫర్వాలేదు! రేపు ఎలాగైనా పదకొండు గంటలకల్లా, ఈ ఇంటర్వ్యూ పూర్తిచేద్దామని చూస్తున్నాను! రేపు ఇంకొక్క రెండు ప్రశ్నలు వేస్తాను

ఆ రెండు ప్రశ్నలు ఈ రోజే చెప్పేయండి, రేపటికి బాగా తయారుచేస్తాను, మా ఆయన్ని

అలా ముందురోజు చెప్పకూడదమ్మా! అప్పటికప్పుడు వెయ్యాలి! అన్నాడు, అవేవో పెసరట్లు లాగా!

ఈ విషయం బయట పొక్కనియ్యం! ప్లీజ్ అన్నయ్యా!

సరే! మరి ఆడిపాజిట్ విషయం!

''ఇప్పుడే యిస్తాను'' అని ఓ అయిదువేలు చేతిలో పెట్టింది. పైగా, మోటార్ సైకిల్ అడగకుండానే, ప్రశ్నలు ముందు చెప్పడమోనన్న భయంతో, తీసుకెళ్లమంది, వసుధ.

వచ్చిన పని అయిపోయింది! రేపు పొద్దున్నే ఆనంద్ గార్ని శుభ్రంగా గెడ్డం, నున్నగా గీసుకోమను అన్నాడు, అయిన క్షవరం చాలదన్నట్లు!

స్వీట్ ప్యాకెట్లు అందించింది! గెడ్డం విషయం చాదస్తంగా చెప్పాననుకోకు, ఫొటోలు అందంగా రావని అన్నాను అని, వివరించాడు.

స్వీట్ ప్యాకెట్లు, ఆ అయిదువేల దక్షిణతో సహా మోటర్ సైకిలెక్కి, టాటా! చెల్లెమ్మా! అని ఉడాయిం చాడు, ఆషాఢభూతి.

మళ్లీ యిప్పటి వరకూ పత్తాలేదు!


అనసూయ, యీ నష్టం వలన ఇక వసుధ ఇంట్లో సరకులు అప్పు పుట్టవని బాధ కలిగింది! ఎలాగైనా, వసుధని కొంచెం మంచి చేసుకుందామని, అసలు ఆ వచ్చిన వాడి మొహంలో నాకు ఓ ఘటం కనిపించింది అంది.

ఘటం వాడి మొహంలో లేదు! వాడు దొంగ వేషాలు వేసివేసి ఎన్ని స్వీట్లు తిన్నాడో, ఏమోగాని, వాడి బొజ్జనీ, ఘటంలా తయారయింది! అయినా ఆ విషయాలు జ్ఞాపకం చేసి నా మనస్సు బాధపెట్టకు! అంది, వసుధ.

ఆ విధంగా, అనసూయ కూడా నష్టపోయింది! ●

# సుందర బన్స్

పశ్చిమబెంగాల్‌లోని సుందర్ బన్స్ మామూలు అడవులు కావు. ఈ ప్రాంతం దాదాపు పదివేల చ.కి.మీ. నేలా, నీరూ విస్తరించిన ప్రపంచంలోనే అతి పెద్ద మాంగ్రూవ్ అడవి. గంగ, బ్రహ్మపుత్ర, మేఘన మూడు మహానదుల ముఖద్వారంలో ఏర్పడిన అతి పెద్ద డెల్టా 80 వేల చదరపు కిలోమీటర్ల ప్రాంతం ఇది. ఈ బన్స్ అంతా చిన్నా పెద్దా కాలువలు ఒకదానితో ఒకటి కలుపబడి ఉన్నాయి. పెద్ద కాలువలు ఒకటిన్నర కిలోమీటర్ల వెడల్పుతో ఉంటాయి. ఈ బన్స్‌లో 54 చిన్నచిన్న దీవులు కలవు. ఇక్కడ రక రకాల మొక్కలు చెట్లు ఉన్నాయి.



సుందరబన్స్ పరిరక్షిత ప్రాంతంగా 1878వ సంవత్సరంలో ప్రకటించబడింది. మన జాతి మృగం పులి. ఈ ప్రదేశం రాయెల్ బెంగాల్ టైగర్స్ అనే ప్రత్యేక పులులకు నివాస స్థానం కావడంతో 1977లో వన్య మృగ అభయారణ్యంగా చేసారు. 1984లో ఇది జాతీయోద్యానంగా మార్చారు. అప్పుడు పులులు నివసిస్తున్న సంఖ్య ఎంతో తెలుసా? 265. ఇక్కడ అడవి పందులు, చుక్కల జింకలు, జంతువులే కాక, నల్లమెడ కొంగల వంటి రకరకాల పక్షులు, డాల్ఫిన్‌లాంటి జలచరాలు కూడా నివసిస్తున్నాయి.

అడవిని రెండు భాగాలుగా విభజించవచ్చు. మొదటిది దిగువ మాంగ్రూవ్ ఉప్పునీళ్ల సముద్ర తీర అరణ్యం. రెండవది ఇసుక దిబ్బలు, చెట్టు చేమలతో నిండిన ఎగువ ప్రాంతం.

1987 ఏప్రిల్‌లో సుందరబన్స్‌ను ప్రపంచ వారసత్వ జాబితాలోకి తీసుకున్నారు. 'రకరకాల మొక్కలతో, విభిన్న జీవరాశులతో అరుదైన జీవవైవిధ్యంగల ప్రపంచంలో మిగిలివున్న అతిపెద్ద మాంగ్రూవ్ అడవి,' కావడమే దీనిని వారసత్వ జాబితాలోకి చేరడానికి ప్రధాన కారణంగా అని చెప్పవచ్చు.

- దివ్య